నేటి దినపత్రిక 17వ సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
శనివారం,25 మే 2024 1

## స్ట్రాంగ్ రూమ్‌ల భద్రతా చర్యలని పరిశీలించిన ఎస్‌పి



**ఏలూరు,మేజర్ న్యూస్:** స్థానిక సి.అర్.రెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఈవిఎం లను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌ల భద్రతా చర్యలను జిల్లా ఎస్పీడిమేరీప్రశాంతి పరిశీలించారు. పటిష్టమైన మూడంచెల భద్రత మధ్య బ్యాలట్ బాక్స్‌లు, స్ట్రాంగ్ రూమ్‌లు ఏర్పాటు. 24గంటలు పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలతో బందోబస్తు విధులు సిసి కెమెరాలతో నిరంతర పర్యవేక్షణ. ప్రతి స్ట్రాంగ్ రూమ్, పరిసరాలలో సిసి టివి కెమెరాలతో ప్రత్యేకనిఘా స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద విధులు నిర్వహిస్తున్న అధికారులకు,సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యేవరకు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని స్ట్రాంగ్ రూమ్‌కు నలువైపులా పోలీస్ పటిష్ట భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలోని పోలీసు అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపడుతూ గార్డ్ సిబ్బందిని నిరంతరం అప్రమత్తం చేయాలని జిల్లా ఎస్పీ ఆదేశాలు ఇచ్చారు.

## జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం

### ఉపాధి హామీ కూలి మృతి

**పెంటపాడు, మేజర్ న్యూస్:** పెంటపాడు మండలం అల్లంపురం గ్రామం వద్ద జాతీయ రహదారిపై ఉపాధి హామీ రహదారి ప్రమాదంలో సంఘటన స్థలంలోనే మృతి చెందాడు. తణుకు మండలం దువ్వ గ్రామానికి చెందిన చిక్కాల సత్యనారాయణ (68) ఉదయం ఉపాధి హామీ కూలి ద్విచక్ర వాహనంపై అలంపురంలో పనిచేయడానికి వచ్చాడు. ఈ క్రమంలో రహదారి దాటుతూ ఉండగా తణుకు నుండి తాడేపల్లిగూడెం వైపు వెళుతున్న ఐ20 కారు బలంగా ఢీకొనడంతో తీవ్ర గాయాలై, తలకు గాయమై సంఘటనా స్థలంలోనే మృతి చెందాడు. సంఘటన స్థలాన్నికి చేరుకున్న పెంటపాడు పోలీసులు ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించారు. కేసు నమోదు చేసినట్లు పెంటపాడు ఎస్సై శేఖర్ తెలియజేశారు.

## మొక్కల పెంపకంతో వాతావరణ సమతుల్యం

- స్వంత ఖర్చులతో 400 మామిడి,నేరేడు,జామ నాటేందుకు శ్రీకారం
- కుటుంబసమేతంగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్



**ఏలూరు,మేజర్‌న్యూస్:**పర్యావరణసమతుల్యానికి, ప్రజల ఆరోగ్యకరమైన నగర వాతావరణాన్ని నిర్వహించేందుకు మొక్కలు నాటి పెంచడం ఎంతో దోహదపడుతుందని,జిల్లా వ్యాప్తంగా ఈ సీజన్‌లో మొక్కలునాటేకార్యక్రమం నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ పేర్కొన్నారు.శుక్రవారం నగరంలో పలు ప్రాంతాల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రసన్నవెంకటేష్ ప్రారంభించారు. తంగెళ్లమూడి-జంగారెడ్డిగూడెం రోడ్డు,సి.ఆర్.ఆర్. కళాశాలవద్ద,అశోక్ నగర్ ,పంపుల చెరువు తదితర ప్రాంతాల్లో కుటుంబసమేతంగా పాల్గొన్న కలెక్టర్ దంపతులు వె.ప్రసన్న వెంకటేష్ ,డా.మానస, వారిపిల్లలతో కలిసి మొక్కలునాటిఅందరికి స్ఫూర్తి దాయకంగా నిలిచారు.ఈ సందర్భంగాజిల్లా కలెక్టర్‌వె.ప్రసన్నవెంకటేష్ మాట్లాడుతూ మొక్కలు పెంచడంద్వారా వాతావరణ సమతుల్యంను పెంపొందిం చేందుకు దోహద పడుతుం దన్నారు. నగరంలో మామిడి, జామ, నేరేడు వంటి ఫల రకాల మొక్కలతోపాటు రావి, తదితర 400మొక్కలనునాటనున్నట్లు తెలిపారు. ఇందుకుఅయ్యేఖర్చును తమ కుమారుని రుద్రాన్ష్ సాయి మణికంఠన్ జన్మదినోత్సవంసందర్భంగాతాము అందిస్తున్నట్లు చెప్పారు. వీటికి ట్రీగార్డ్స్ అమర్చి పెంపకం విషయంపై స్థానిక అధికారుల పర్యవేక్షణ ఉంటుందన్నారు. జిల్లా కలెక్టర్‌సతీమణిడా.మానస మాట్లాడుతూ వివిధ జీవరాసుల ఆకలి తీర్చేదిశగా పండ్ల మొక్కలను పెంచడం ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి డి.పుష్పామణి, ఏలూరు ఆర్డిఓ ఎన్ఎస్ కె.ఖాజావలి,నగరపాలక సంస్థ కమీషనరు ఎస్. వెంకటకృష్ణ, డ్వామా పిడి ఎ.రాము, డిఎఫ్ఓ శైలజ, తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగనున్న ఓఎన్జిసి పైప్‌లైన్‌లు నిర్మాణం

### - జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**భీమవరం,మేజర్‌న్యూస్:** స్థానిక కలెక్టరేట్ వశిష్ట కాన్ఫరెన్స్ హాల్ నందు సీతారామపురం సౌత్, యర్రంశెట్టి వారి పాలెం,రుస్తుంబాధ గ్రామాల రైతులతో, ఓఎన్జిసి అధికారులతో శుక్రవారం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సమావేశమై ఇరువురుకు ఆమోదయోగ్యమైన పరిష్కారానికి చర్చలు జరిపి పరిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ గత సమావేశంలో కొన్ని పరిష్కార మార్గాలను రైతుల ముందు ఉంచడం జరిగిందన్నారు. ఆ సమావేశానికి కొనసాగింపుగానేడుజరిగిన సమావేశంతో ఓఎన్జిసి పైపులైన్ల నిర్మాణానికి రైతులు ఆమోదంతో పూర్తి పరిష్కారాన్ని చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే ఎర్రంశెట్టి వారిపాలెంలో పైపులైన్లు వెళ్తున్న మార్గంలో రోడ్డుకి అనుకుని ఉన్న భూములను సర్వే చేయించి వాస్తవ హక్కుదారులను 70 మందిని గుర్తించడం జరిగిందన్నారు. 70 మంది రైతులకు ఒన్ టైమ్ సెటిల్మెంట్ క్రింద రూ.35 లక్షలు ఒఎన్జీసీ సిఎస్ఆర్ నిధుల నుండి చెల్లించడానికి ఆ సంస్థ అంగీకరించడం జరిగిందన్నారు. దీనితోపాటు ఓఎన్జిసి పైప్ లైన్లు వెళ్లే మూడు గ్రామాలకు ఒక్కొక్క గ్రామానికి 15 లక్షల రూపాయలు చొప్పున రూ.45 లక్షలు గ్రామాల అభివృద్ధికి నిధులను ఓఎన్జిసి ద్వారా మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ సి.వి.ప్రవీణ్ ఆదిత్య, జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయ భాస్కరరావు, నరసాపురం ఆర్డీవో అచ్యుత్ అంబరీష్, నరసాపురం డి.ఎస్.పి శ్రీనివాసరావు,ఓఎన్‌జిసి జనరల్ మేనేజర్ (హెచ్.ఆర్) జాన్ వెస్లీ, జనరల్ మేనేజర్ (ప్రాజెక్టు) శ్యామ్ రాజ్, జిల్లా సర్వే అధికారి కె.జాషువా, వైఎస్ పాలెం సర్పంచి ఎర్రంశెట్టి బాబులు, మూడుగ్రామాలరైతులప్రతినిధులుయర్రంశెట్టి హరికృష్ణ, డి.వెంకట్,బి రవీంద్ర, కొద్దిమంది రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## స్ట్రాంగ్ రూమ్‌లు తనిఖీ చేసిన జెసి



**ఏలూరు,మేజర్ న్యూస్:** దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గ ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూంల వద్ద భద్రతను జాయింట్ కలెక్టర్, దెందులూరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి బి.లావణ్య వేణి శుక్రవారం తనిఖీచేశారు. ఏలూరు లోని సర్. సి.ఆర్. ఇంజనీరింగ్ కళాశాల లో ఏర్పాటు చేసిన ఈవీఎంల స్ట్రాంగ్ రూం ను ఆమె పరిశీలించారు. ఈవీఎం లకు తలుపులకు వేసిన తాళాలను,తాళాలకున్న సీళ్లను క్షుణ్ణంగా పరిశీలించారు. అన్ని చోట్లా సీసీ కెమెరాలు పరిశీలన చేశారు. తనిఖీ అనంతరం సందర్శకుల రిజిష్టర్ లో ఆమె సంతకం చేశారు. ఈవిఎం కంట్రోల్ రూంను పరిశీలించారు.

## అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన



**ఏలూరు,మేజర్ న్యూస్:** ప్రకృతి వైపరీత్యాలు, అగ్నిప్రమాద సమయంలో ఆస్థి, ప్రాణ నష్టాల నివారణకు తీసుకోవలసిన చర్యలపై ప్రజలలో మరింత అవగాహన పెంచేలా కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ అన్నారు. స్థానిక ఫైర్ స్టేషన్ సెంటర్ లోని రాష్ట్ర విపత్తుల స్పందన, అగ్నిమాపక శాఖ కార్యాలయాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ సందర్శించి అగ్నిమాపక వాహనాలు, వాటర్ బోట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ జిల్లాలో ప్రకృతి వైపరీత్యాలు, అగ్నిప్రమాద సమయాలలో అందించే అగ్నిమాపక సిబ్బంది సేవలు ఎనలేనివన్నారు. వేసవిలో ఎక్కడైనా అగ్నిప్రమాదం సంభవిస్తే వెంటనే స్పందించి ప్రాణ, ఆస్థి నష్టం జరగకుండా చర్యలు తీసుకుంటున్నారన్నారు. జిల్లాలో కుక్కునూరు, వేలేరుపాడు, పోలవరం మండలాల్లో వరదల సమయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల స్పందన, అగ్నిమాపక శాఖ సిబ్బంది గొప్ప సేవలందించారని, వారి సేవల వల్ల ఎటువంటి ప్రాణ, ఆస్థి నష్టాలు జరగకుండా నివారించగలిగామన్నారు. జిల్లా ఫైర్ ఆఫీసర్ సిహెచ్.రత్నబాబు మాట్లాడుతూ జిల్లాలో 6 రాష్ట్ర విపత్తుల స్పందన, అగ్నిమాపక శాఖల కార్యాలయాలు ఉన్నాయని, వాటిలో 8 అగ్నిమాపక నివారణ వాహనాలు ఉన్నాయన్నారు. అత్యవసర పరిస్థితిలో వినియోగానికి యంత్రపరికరాలు, వాటర్ బోట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. అసిస్టెంట్ ఫైర్ ఆఫీసర్ వి.రామకృష్ణ, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్మ్ డ్ రిజర్వుడ్, స్పెషల్ పోలీసుల ఆత్మీయ సమ్మేళనం



**ఏలూరు, మేజర్ న్యూస్:** సార్వత్రిక ఎన్నికలలో ఏలూరు జిల్లా ఆర్మ్ డ్ రిజర్వ్ పోలీస్ సిబ్బంది, స్పెషల్ పోలీస్ సిబ్బంది మెరుగైన ఉద్యోగ నిర్వహణ నిర్వహించినందుకు ఆత్మీయ సమ్మేళనం శుక్రవారం రాత్రి నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఏలూరు జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి ప్రారంభించారు.సిబ్బందికి ఎస్పీ స్వయముగా భోజనం వడ్డన చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉద్యోగ నిర్వహణ చేసిన సిబ్బంది అందర్నీ అభినందించారు.ఇదే స్ఫూర్తితో జూన్ 4 వ తేదీన నిర్వహించే కౌంటింగ్ బందోబస్తులో కూడా ప్రజలకు మెరుగైన సేవలు అందించుట కొరకు సిబ్బంది కృషి చేయాలని ఈ సందర్భంగా సిబ్బందికి దశ దిశ ను నిర్దేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ పవన్ కుమార్, ఆర్ఎస్ఐలు నరేంద్ర, భాస్కరరావు, వెంకటేష్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## 25న జరిగే పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

- జిల్లాలో 6 సెంటర్లు
- హాజరుకానున్న 840 అభ్యర్థులు



**భీమవరం,మేజర్ న్యూస్:** జిల్లా కలెక్టరేట్ జిల్లా రెవిన్యూ అధికారి ఛాంబరులో శుక్రవారం డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసరు స్క్రీనింగు పరీక్షలు ఈ నెల 25 వ తేదీన జరిగే పరీక్షలపై ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ అధికారులు,సంబంధిత అధికారులతో జిల్లా రెవిన్యూ అధికారి జె.ఉదయ భాస్కరరావు సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఆరు పరీక్షా కేంద్రాల్లో 840 అభ్యర్థులు హాజరవుతున్నారని తెలిపారు. భీమవరం డియన్ఆర్ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగు టెక్నాలజీ 130,భీమవరం విష్ణు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ 100, భీమవరం దంతులూరు నారాయణరాజు (అటానమస్) కాలేజీ 100,నరసాపురం స్వర్ణాంధ్ర కాలేజీ ఆఫ్ ఇంజనీరింగు అండ్ టెక్నాలజీ 100, తాడేపల్లిగూడెం శ్రీ వాసవి ఇంజనీరింగు కాలేజీ 250, తాడేపల్లిగూడెం శశి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగు 160 మొత్తం 840 మంది హాజరు అవుతున్నారన్నారు. కంప్యూటరు ఆధారిత పరీక్షలు ఉదయం 9 గంటలు నుండి 11:30 గంటలు వరకు జరుగుతుందన్నారు.

పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు ఉదయం 7.30 గంటల నుండి 8.15 వరకు, గ్రేస్ పీరియడ్ కలుపుకుని 8.30వరకుమాత్రమేపరీక్షా కేంద్రం లోకి అనుమతించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిపియస్సీ సెక్షన్ అధికారులు గిరిజ, అమ్మాజి, పురపాలక సంఘం కమీషనరు యం.శ్యామల,ఎపియస్ ఆర్టీసీ పరసనల్ ఆఫీసరు యల్. గీతావాణి, లైజనింగు అధికారులు, కాలేజీ సూపడేంట్లు, పాల్గొన్నారు.

## వైభవోపేతంగా ద్వారకాధీశుని తిరుకళ్యాణ మహోత్సవం





**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** ద్వారకాధీశుని వైశాఖ మాస తిరుకళ్యాణ మహోత్సవం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. శ్రీవారి ఆలయ నిత్య కళ్యాణ మండపంలో శుక్రవారం సాయంత్రం వేద సభను దేవస్థానం అధికారులు అర్చకులు వేద పండితులు వేద సభను అట్టహాసంగా నిర్వహించారు.ఈక్రమంలోఆలయఈవోంటర్ త్రినాధ రావు దంపతులు పాల్గొన్నారు.శ్రీవారి బ్రహ్మోత్సవాలు సమయములో రథోత్సవం మరుసటి రోజున ఇక్కడ వేద సభను నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఆలయ ఆవరణలో స్వామి అమ్మవార్లను తొళ్ళకం వాహనంపై ఉంచి అర్చకులు ప్రత్యేక పూల అలంకరణ చేశారు. అనంతరం మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి వాహనాన్ని నిత్య కళ్యాణ మండపం వద్దకు తీసుకువచ్చారు.అక్కడ వేదికపై ఏర్పాటుచేసిన రజిత సింహాసనం పై కళ్యాణం మూర్తులను నుంచి విశేష అలంకరణ చేశారు. అనంతరం స్వామి అమ్మవార్లకు హారతి ఇచ్చారు. ఆ తర్వాత పండితులు శ్రీవారు అమ్మవార్ల గుణగణాలను కీర్తిస్తూ వేద మంత్రోచ్చారణల జరిపారు.అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామి వారు పద్మావతి అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు మంత్రపుష్పం సమర్పించారు.

వేదిక ముగింపు లో అర్చకులను, పండితులను, ఆలయఈ ఓ వేంద్ర త్రినాధ రావు ఘనంగా సత్కరించారు. మురళీకృష్ణ అలంకారంలో చిన్న వెంకన్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏడవ రోజు మురళీకృష్ణ అలంకరణలో స్వామివారు భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించారు. భక్తులు స్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన 10 సప్లమెంటరీ పరీక్షలు



**భీమడోలు,మేజర్ న్యూస్ :** భీమడోలు మండలంలో 10వ తరగతి అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. పరీక్షల నిర్వహణకు భీమడోలు హై స్కూల్ తో పాటు, పొలసానిపల్లి బాలయోగి గురుకులం (బాలికలు )పాఠశాలలను కేంద్రాలుగా ఎంపిక చేశారు.శుక్రవారం నిర్వహించిన తెలుగు పరీక్షలకు భీమడోలు కేంద్రానికి కేటాయించిన 90 మందిలో 38 మంది హాజరయ్యారు. పొలసానిపల్లి గురుకులం కేంద్రానికి కేటాయించిన 69 మందిలో 20 మంది హాజరయ్యారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు భీమడోలు మండల విద్యాధికారి శ్రీనివాసరావు తెలిపారు.

## 140 మోటార్ సైకిళ్లు సీజ్



**ఏలూరు,మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి ఆదేశాలపై ఏలూరు జిల్లా వ్యాప్తంగా గడిచిన 24 గంటలలో ఇప్పటివరకు ఏలూరు జిల్లాలో 17చోట్ల కార్డెన్ అండ్ సెర్చ్ జరిగింది. ఈ సందర్భంగా రికార్డులు సరిగాలేని 140మోటార్ సైకిళ్లను సీజ్ చేసినట్లుగా పత్రికా ప్రకటన ద్వారా జిల్లా ఎస్పీ తెలిపారు.

## మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

### - జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి



**ఏలూరు,మేజర్ న్యూస్:** వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడానికి మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి తెలిపారు. శుక్రవారం స్థానిక రామచంద్రరావు పేటలోని శ్రీ వేంకటేశ్వరస్వామి గుడివద్ద తూర్పుప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఉద్యోగులచే ఏర్పాటుచేబడిన ఉచిత మజ్జిగ పంపిణీ కేంద్రం లో ప్రజలకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ లావణ్యవేణి మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న ఎండల ఉష్ణోగ్రతలు వల్ల ఇబ్బంది పడుతున్న ప్రజలకు ఈ చలివేంద్ర ద్వారా మజ్జిగ పంపిణీ చేస్తున్న తూర్పుప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఉద్యోగులకు అభినందనలు తెలిపారు. ఎపిఇపిడిసిఎల్ ఎస్ఇ పి.సాల్మన్ రాజు మాట్లాడుతూ ఏప్రిల్ 14వ తేదీ నుండి రోజుకి 150 లీటర్ల పైగా విజయ డైరీ ద్వారా మజ్జిగ కొనుగోలు చేసి, ప్రజలకు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏలూరు సర్కిల్ విద్యుత్ ఇఇ యం.ఝాన్సీ,ఆపరేషన్ ఇఇ జెపిబి నటరాజన్, ఎపిఇపిడిసిఎల్ జనరల్ సెక్రటరీ ఎస్సీ, ఎస్టీ అసోషియేషన్ సిహెచ్ సాయిబాబు,ఎస్సీ, ఎస్టీ రీజనల్ ప్రెసిడెంట్ జి.ఎ.వి. పాల్, ఎస్. బలుసుబాబు, యం. రమేష్, పి. శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ ముసుగులో అల్లర్లు చేస్తే కేసులు



**వేలేరుపాడు,మేజర్ న్యూస్ :** ఎన్నికల కోడ్ అమలులో భాగంగా మండలంలో 144సెక్షన్‌విధించడం జరిగిందని కుక్కునూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్‌అన్నారు. శుక్రవారం పోలీస్ స్టేషన్ ఆవరణలో అన్ని రాజకీయ పార్టీల ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఎవరు ఓడిన,గెలిచిన కానీ ప్రతీ ఒక్కరు సంయమనం పాటించాలని కోరారు.

ఎక్కడైనా అల్లర్లు సృష్టిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గొడవలు కొట్లాటలతో కేసులలో ఇరుక్కొని కోర్టులకు వెళ్లాల్సిన పరిస్థితిని కొని తెచ్చు కోవద్దని సూచించారు.ఈ సమావేశంలో యస్ఐ లక్ష్మి నారాయణ,వివిధ రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అంబికా మాతను దర్శించుకున్న కలెక్టర్ దంపతులు



ఏలూరు,మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్ కుమారుడు రుద్రాన్ష్ సాయి మణికంఠన్ జన్మదిన సందర్భంగా జిల్లాకలెక్టర్ దంపతులు వె.ప్రసన్న వెంకటేష్, మానసలు కుటుంబ సమేతంగా శుక్రవారం సత్రంపాడులోని అంబికాదేవి ఆలయంలో అమ్మవారిని దర్శించుకున్నారు.ఆలయపురోహితులు కలెక్టర్ దంపతులకు స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## జానకీగూడెంలో పోలీసుల విస్తృత తనిఖీలు



**ముదినేపల్లి,మేజర్‌న్యూస్ :** మండలంలోని బొమ్మినంపాడు శివారు జానకీగూడెంలో పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. ఓట్ల లెక్కింపు సమయం దగ్గర పడుతుండడంతో ఈ తనిఖీలు ప్రాధాన్యత సంతరించుకుంది. ముందుగానే అసాంఘిక శక్తులను గుర్తించి నివారించేందుకు జిల్లా ఎస్పీ డి మేరీప్రశాంతి ఆదేశాల మేరకు కైకలూరు సీఐ కృష్ణకుమార్ ఆధ్వర్యంలో ఎస్సై డివెంకట్ కుమార్ పోలీస్ బృందం జానకీగూడెంలో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలో పలు ఇళ్ళను, అనుమానం ఉన్న పలువురు వ్యక్తుల వాహనాల పై ఆరాతీసి రికార్డులను పరిశీలించారు.

## కిషోర బాలికలు ఆరోగ్య పరిరక్షణ పట్ల అవగాహన



**భీమడోలు, మేజర్ న్యూస్ :** కిషోర బాలికలు ఆరోగ్య పరిరక్షణ పట్ల అవగాహన కలిగి ఉండాలని ఐసిడిఎస్ భీమడోలు ప్రాజెక్ట్ సిడిపిఓ వి.ఎ.ఎస్. విజయలక్ష్మి కోరారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో కిశోర బాలికలకు మాసిక మహోత్సవ కార్యక్రమాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. దీనిలో భాగంగా కిశోర బాలికలకు సెక్టార్ సూపర్వైజర్ నూర్జహాన్ ఆధ్వర్యంలో అంబరుపేట పేట గ్రామపంచాయతీ పరిధిలో అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిడిపిఓ మాట్లాడుతూ, కిషోర్ బాలికలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, పోషకాహారం విలువల గురించి తెలుసుకోవాలని, సరైన ఆహారం తీసుకోకుంటే కలిగే ఇబ్బందులను గుర్తించాలని కోరారు. ఈ మేరకు ఐసిడిఎస్ అందజేస్తున్నసహాయ సహకారాలను సద్వినియోగ పరుచుకోవాల న్నారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్ వాడీ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్ వాభడీ కేంద్రాల ద్వారా లబ్ధి పొందుతున్న వారు హాజరయ్యారు.

## ట్రాన్స్ పర్ సర్టిఫికెట్(టిసి)పోయినది

పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం నివాసి చీకట్ల సురేష్ కుమారుడు చీకట్ల రుషి తెలియజేయునది ఏమనగా ది 18-5-2024వ తేదీ అనగా శనివారం నాకు చెందిన పదవ తరగతి ట్రాన్స్ పర్ సర్టిఫికెట్ జిరాక్స్ చేయించుకునేందుకు మేము నివాసం ఉంటున్న లూథరన్‌చర్చిసమీపమునుండిబజారుకువెళుతూ ఉండగా మార్గమధ్యలో పడిపోయినది. రుస్తుంబాధలోనిప్లైజ్ అడ్వెంటిస్ట్ స్కూల్ నుండి పొందిన సీబీఎస్‌ఈ సిలబస్‌కు సంబంధించి పదవ తరగతి పాస్ అయిన టిసి పడిపోయినది.దొరికినవారు అందజేయవలసిన కోరుచున్నాను.

ఇట్లు,
చీకట్లరుషి
సెల్ నెంబర్ 8008423669

## గర్భిణీలకు కిల్కారి మొబైల్ సేవలపై అవగాహన



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** ప్రతి గర్భిణీ ఆరోగ్యకరమైన పండంటి బిడ్డకు జన్మనివ్వడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వారికి ఆరోగ్యకరమైన విషయాలపై అవగాహన కల్పించాలని వైద్యాధికారిని డాక్టర్ ఎం నవ్య జీవన్ తెలిపారు. లంకలకోడేరు ప్రాథమికఆరోగ్య కేంద్రంలో ఏఎన్ఎం. ఆశా కార్యకర్తలకు గర్భిణీ స్త్రీలకు సంబంధించిన కిల్కారి మొబైల్ సేవలపై అవగాహన కల్పించారు. ఈ సేవలు వలన గర్భిణి కి 4 నెలల నుండి బిడ్డ పుట్టే వరకు కిల్కారి మొబైల్ సేవలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. బిడ్డ పుట్టిన తర్వాత సంవత్సరం లోపు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. ప్రతిరోజు ఆశ కార్యకర్తలు ప్రతి గర్భిణీ స్త్రీ ఇంటికి వెళ్లి వారికి ఈ కిల్కారి మొబైల్ సేవలు ద్వారా అవగాహన కల్పించాలని తెలిపారు.మాతా శిశు సంరక్షణ కార్డు ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి గుడాల హరిబాబు. పీహెచ్ ఎన్ పి. ఎలిజబెత్. సూపర్వైజర్ డి కమల ఎస్.కె అమలేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## శాఖ గ్రంథాలయంలో కరాటేలో శిక్షణ



**నరసాపురం,మేజర్ న్యూస్ :** ప్రథమ శ్రేణి శాఖ గ్రంథాలయం నందు వేసవి జ్ఞాన తరగతులలో భాగంగా గురువారం కరాటే పై శిక్షణ ఇచ్చారు.కరాటే మాస్టర్ తామరశ్ కృష్ణ విద్యార్థుల ఆత్మ రక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అనంతరం కాకిలి సమయస్ఫూర్తి, నిజాయితీ విలువ కథలను గ్రేడ్ వన్ లైబ్రేరియన్ కేజే ఎస్ ఎల్ కుమారి పిల్లలకు వివరించారు. స్కూల్ అసిస్టెంట్ జి.శ్రీనివాస్ యోగలో శిక్షణ తదనంతరంక్యారమ్స్ ఆడించారు. ఈ సమ్మర్ క్లాసెస్‌ను పిల్లలు ఉపయోగించుకొన వలసిందిగా గ్రేడ్‌వన్ లైబ్రేరియన్ కుమారి కోరారు.

# నేడే డివైఈఓల నియామక పరీక్ష

- హాజరుకానున్న 320 అభ్యర్థులు
- 144 సెక్షన్ అమలు
- జిల్లా రెవిన్యూ అధికారి డి.పుష్పామణి



**ఏలూరు,మేజర్ న్యూస్:** 25న జరగనున్న ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ పరీక్షా నిర్వహణ సంబంధిత అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని జిల్లా రెవిన్యూ అధికారి, జిల్లా పరీక్షా సమన్వయ అధికారి డి. పుష్పామణి తెలిపారు. శుక్రవారం డిఆర్ఓ ఛాంబర్‌లో జరిగిన సమావేశంలో డిఆర్ఓ పుష్పామణి మాట్లాడుతూ ఏలూరులో 2 పరీక్షా కేంద్రాలలో ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ పరీక్షలు నిర్వహణ జరుగుతుందని వీటిలో సిద్ధార్థా క్వెస్ట్ సిబిఎస్ స్కూల్ లోను, ఏలూరు ఇంజనీరింగ్ టెక్నాలజీకళాశాలలోను పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ పరీక్షలకు 320 మంది అభ్యర్థులు హాజరవుతారని తెలిపారు. ఈపరీక్షలు పూర్తిగా కంప్యూటర్ ఆధారితతో కూడినవని తెలిపారు. ఉదయం 9.00 గంటల నుండి ప్రారంభమయ్యేఈపరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు ఉదయం 7.30 గంటల నుండి 8.15 గంటల వరకు గ్రేస్ పిరియడ్ 8.30 గంటలవరకుమాత్రమేఅనుమతించడం జరుగుతుందని తెలిపారు. దీనికి సంబంధించి ఆర్‌టిసి బస్సులు అభ్యర్థులకు అనువుగా ఉండేలాగా ఏర్పాట్లు చూడాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు.ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ తరపున అసిస్టెంట్ సెక్రటరీఏ.కృష్ణవేణి (మోనిటర్), అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ఎన్.కస్తూరినిపరీక్షనిర్వహణఅధికారులుగా నియమించి నట్లు తెలిపారు.

# వైఎస్ఆర్ కాలనిలో కార్డెన్స్ సెర్చ్

- ప్రశాంతంగా ఓట్ల లెక్కింపునకు సహకరించాలి : ఎఎస్‌పి



**ఏలూరు,మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి ఆదేశాలపై స్థానిక వైఎస్ఆర్ కాలనిలో ఏలూరు 1 టౌన్ ప్రాంతంలో కార్డెన్ సెర్చ్ అదనపు ఎస్పీ అడ్మిన్ జి.స్వరూపారాణి, ఏలూరు డిఎస్పి ఈ శ్రీనివాసులు ఆధ్వర్యంలోఇన్స్పెక్టర్లు స్పైలు,పోలీస్ సిబ్బంది నిర్వహించారు.అనుమానాస్పద వ్యక్తులను గుర్తించి ఏ విధమైన ధ్రువపత్రాలు లేని ద్విచక్ర వాహనాలు 70, మూడు ఆటోలు స్వాధీనం చేసుకున్నామని డీఎస్పీ ఈ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సిఐ నాగులపల్లి రాజశేఖర్,టూ టౌన్ సిఐ ఎం ప్రభాకర్ రావు,త్రీ టౌన్ సిఐ కాగిత శ్రీనివాసరావు,భీమడోలు సిఐ బండి భీమేశ్వర రవికుమార్,పోలీస్ సిబ్బంది 100 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ అడ్మిన్ జి.స్వరూప రాణి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలను ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించిన నేపథ్యంలో జూన్ 4వ తేదీన నిర్వహించే కౌంటింగ్ ను కూడా ప్రశాంతంగా నిర్వహించుట కొరకు అన్ని రకాల ఏర్పాట్లను జిల్లా వ్యాప్తంగా చేసినట్లు వివరించారు. నిరంతరం రౌడీ షీటర్ల పై ట్రబుల్ మాంగర్స్ పై,నిఘా ఉంచినట్లు,జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో కార్డెన్స్ సెర్చ్‌లు నిర్వహిస్తూ ప్రజాహితమైనటువంటి ప్రశాంతమైన వాతావరణంలో కౌంటింగ్ నిర్వహించుట కొరకు జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో ముందస్తు చర్యలను తీసుకుంటున్నట్లు తెలిపారు.

## శ్రీకాలభైరవీ అమ్మవారి ఆలయం వద్ద అన్నసమారాధన



**పెదవేగి,మేజర్ న్యూస్:** మండల కేంద్రం పెదవేగిలో వేంచేసియున్న శ్రీకాలభైరవీ అమ్మవారి తిరునాళ్ళ ముగింపు సందర్భంగా శుక్రవారం భారీ అన్నసమారాధన ఏర్పాటు చేశారు. ఐదురోజులుగా అమ్మవారి ఆలయంలో తిరునాళ్ళు ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్పర్సన్ తాతా శారద ఆధ్వర్యంలో, కమిటీసభ్యులు రాజులపాటి బాపనయ్య, పద్మారావు, శ్రీనివాసరావు, నాగరాజు, చిన్నా,నామాలు తదితరులు ఉత్సవ ఏర్పాట్లను పర్యవేక్షించారు. శుక్రవారం జరిగిన అన్నసమారాధనలో పెదవేగితోపాటు లక్ష్మీపురం, గార్లమడుగు, న్యాయంపల్లి, కూచింపూడి తదితర గ్రామాలనుంచి భక్తులు పెద్దఎత్తున పాల్గొని, అమ్మవారి అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

## వృద్ధురాలి మెడలో 5 కాసుల బంగారం చోరి



**కామవరపుకోట,మేజర్‌న్యూస్:** కామవరపుకోట మండలంలోని ఆడమిల్లి శివారు చిన్నమ్మారావు పాలెంలో ఓ వృద్ధురాలి మెడలో నుంచి 5 కాసుల బంగారాన్ని ఇద్దరు దొంగలు అపహరించారు. శుక్రవారం మధ్యాహ్నం తులసమ్మ తన ఇంటి ముందు కూర్చొని ఉండగా ఇద్దరు యువకులు వచ్చి మంచినీళ్లు కావాలని అడిగారు. ఆమె లోపలకు వెళ్లే ప్రయత్నం చేస్తుండగా ఒకడు ఆమె మెడలో నుంచి బంగారం గొలుసు లాగేశాడు. అనంతరం ఆ దొంగలిద్దరు ఆడమిల్లి మీదుగా కామవరపుకోట వైపు వెళ్లిపోయారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. తులసమ్మ ఆ దొంగను ప్రతిఘటించేందుకు విఫల ప్రయత్నం చేసినట్టు తెలిపారు. ఈ సంఘటనపై తడికలపూడి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. దొంగిలించిన బంగారం విలువ సుమారు రు. 2 లక్షలకు పైనే ఉంటుందని ఆమె తెలిపారు.

## సాల్వేషన్ ఆర్మీ చర్చి నిర్మాణానికి శంకుస్థాపన



**దెందులూరు,మేజర్ న్యూస్:** దెందులూరులో సాల్వేషన్ ఆర్మీ నూతన చర్చి నిర్మాణానికి సాల్వేషన్ ఆర్మీ సుమిత్ర మసి శుక్రవారం శంకుస్థాపన చేశారు. డివిజనల్ కమాండర్ మోషే దెందులూరు కోర్ ఆఫీసర్ కాకి రమణయ్య రిటైర్డ్ కల్నల్ జోషియా డివైస్ శ్యామ్ కుమార్ దెందులూరు రక్షణ సైన్యం సంఘ పెద్దలు సంఘస్తులు గృహ సమితి సభ్యులు యువజనులు తెలంగాణ హ్యూమన్ రైట్స్ కమిషన్ డైరెక్టర్ పల్లె హర్షవర్ధన్ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. దెందులూరు సాల్వేశన్ ఆర్మీ నూతన చర్చి నిర్మాణానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్న దాతలను కల్నల్ యాకూబ్ మసి కోర్ ఆఫీసరు కాకి రమణయ్య రిటైర్డ్ కల్నల్ జోషియా సాల్వేషన్ ఆర్మీ కోర్ సంఘ యూత్ సభ్యులను అభినందించారు.

## వైభవంగా శ్రీ మావూరి అమ్మవారి జాతర మహోత్సవం




**పాలకొల్లు,మేజర్ న్యూస్:** స్థానిక 8 వార్డ్ బంగారు చెరువుగట్టులో వేంచేసియున్నశ్రీ మావూరి అమ్మవారి జాతర మహోత్సవ సందర్భంగా అఖండ అన్న సమారాధన ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుడాల శ్రీహరి గోపాలరావు సతీమణి గుడాల మంగతయారు పాల్గొని,అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించి అన్న ప్రసాదం వడ్డించారు. ఈ కార్యక్రమంలో పాలకొల్లు పట్టణ అధ్యక్షులు చందాక సత్తిబాబు ,వార్డ్ ఇంచార్జ్ దొమ్మేటి వెంకట్రావు, శంకరపు శ్రీనివాస్, ఇజ్జడచిన్నబాబుసనమండ వీరస్వామి, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యవసాయ విద్యార్థుల క్షేత్ర స్థాయి పరిశీలనతో మరింత విజ్ఞానం



**పెదవేగి,మేజర్ న్యూస్:** వ్యవసాయ విద్యను అభ్యసించే విద్యార్థులు క్షేత్రస్థాయి పరిశీలనతో మరింత విజ్ఞానం లభిస్తుందని మార్టేరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం సహ సంచాలకుడు డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏలూరు ఏరువాక కేంద్రం ఆధ్వర్యంలో మార్కాపురం ఎన్ఎస్ వ్యవసాయ కళాశాల విద్యార్థులు పెదవేగి మండలం నడిపల్లిలో క్షేత్రస్థాయి పరిశీలన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నడిపల్లి రైతు భరోసా కేంద్రం దగ్గర ఏర్పాటు చేసిన అవగాహనా సదస్సులో సాగులో మెళకువలు, క్షేత్రస్థాయి పరిశీలనతో కలిగినే లాభాలపై శాస్త్రవేతలు అవగాహన కల్పించారు. ఏలూరు ఏరువాక కేంద్రం సమన్వయకర్త డాక్టర్ కె.ఫణికుమార్ మాట్లాడుతూ రైతుల అనుభవాలను తెలుసుకోవడం వ్యవసాయ విద్యార్థికి మేలు చేస్తుందన్నారు. పుస్తక పరిజ్ఞానంతోపాటు నేరుగా సాగు పరిస్థితిని తెలుసుకుంటే ఆ అనుభవం విద్యార్థికి మరింత మేలు చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ ఆర్పిఎస్కెరెడ్డి, ఏలూరు ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త ఎన్.నాగేంద్రబాబు,పెదవేగి మండల వ్యవసాయాధికారిణి ఏరప్రియాంక నడిపల్లి అర్బీకే వీఏఏ లహరి, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# కౌంటింగ్ సిబ్బంది తొలి ర్యాండమైజేషన్ పూర్తి



**ఏలూరు,మేజర్ న్యూస్:** సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఓట్ల లెక్కింపుకు సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తిచేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ తెలిపారు. జూన్ 4వ తేదీన నిర్వహించనున్న ఓట్ల లెక్కింపుకు కౌంటింగ్ సూపర్ వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్లకు ర్యాండమైజేషన్ ప్రక్రియను శుక్రవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో ఏలూరు పార్లమెంటు,7 అసెంబ్లీ నియోజకవర్గాలకు జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు నిర్వహించడం జరుగుతుందన్నారు. కౌంటింగ్ ప్రక్రియకు 289 మంది కౌంటింగ్ సూపర్ వైజర్లు ,340 మంది కౌంటింగ్ అసిస్టెంట్లు, 309 మంది మైక్రో అబ్జర్వర్లు మొత్తంగా 938 మంది కౌంటింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ పారదర్శకంగా ఎన్ఐసి సాఫ్ట్ వేర్ ఆన్ లైన్లో పూర్తిచేశామని తెలిపారు. ర్యాండమైజేషన్ ప్రక్రియలో జిల్లా రెవిన్యూ అధికారి డి. పుష్పామణి, కలెక్టరేట్ ఏవో కె. కాశీ విశ్వేశ్వరరావు, ఎన్ఐసి డిఐఓ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

## అంబులెన్స్ ఓనర్ రాజ్ కమల్‌కు న్యాయం చేయకపోతే ఆమరణ దీక్ష



**తణుకు,మేజర్ న్యూస్:** తణుకులో అంబులెన్స్ ఓనర్ కప్పల రాజ్ కమల్ అనే ఎస్సి మాల సామాజిక వర్గనికి చెందిన వ్యక్తిని వేధిస్తూ చెప్పుతో కొట్టిన యూనియన్ ప్రెసిడెంట్ సత్యనారాయణ, అతని కుమారుడు విజయ్ పై చర్యలు తీసుకోవాలని,అలాగే తణుకు ప్రైవేట్ అంబులెన్స్ లు అన్నీ టికీ ఒకే సీరియల్ విధానం పాటించాలి అని జై భీమ్ దళిత ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షులు చోళ్ళ రాజు డిమాండ్ చేశారు. మూడు నెలలుగా ఆర్థికంగా నష్టపోయిన రాజ్ కమల్ కుటుంబానికి న్యాయం చేయాలని,లేని పక్షంలో తణుకులో రాజ్ కమల్ కుటుంబంతో పాటు నేను కూడా ఆమరణ నిరాహారదీక్షచేస్తామనిచోళ్ళరాజుపోలీసులను హెచ్చరించారు. తణుకు హౌసింగ్ బోర్డు కాలనీలోని డాక్టర్. అంబేద్కర్ భవనం నందు బాధితుల కుటుంబ సభ్యులతో కలిసి పత్రికా విలేకరుల సమావేశం ఎర్పాటు చేసారు. కేసు విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన తణుకు, నరసాపురం పోలీసులు, ప్రైవేట్ అంబులెన్సు యూనియన్ నాయకులపై కఠిన చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ ఆలోచన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చవ్వాకుల. భరత్ కుమార్ డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండే. నాగేశ్వరావు, కప్పల. రాజు, పావని, వెంకటేశ్వర రావు, తదితరులు పాల్గున్నారు.

## ఛాంబర్స్‌లో బిబిఎ కోర్సుకు ఏఐసిటిఈ గుర్తింపు



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** స్థానిక బి.ఆర్.ఆర్.అండ్.జి,కే,ఆర్ ,చాంబర్స్ డిగ్రీ కళాశాలకు బిబిఏ హానర్స్ కోర్సుకు ఏఐసిటిఈ, న్యూఢిల్లీ వారి గుర్తింపు లభించిందని,2024-25 సంవత్సరం నుండి ఏఐసిటిఈ వారి అనుబంధంగా, ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం వారి అఫిలియేషన్ తో 60 సీట్లకు ప్రవేశాలు ఉంటాయని కళాశాల చైర్మన్ కె.వి.ఆర్ నరసింహారావు విలేకరుల సమావేశంలో తెలియజేశారు. పట్టణంలో ఏఐసిటిఈ, న్యూఢిల్లీ వారి గుర్తింపుతో బి బి ఎ కోర్సు నిర్వహిస్తున్న ఏకైక డిగ్రీ కళాశాల చాంబర్స్ కళాశాల అన్నారు. జాతీయస్థాయి ప్రమాణాలు డిగ్రీ కళాశాలలో కొనసాగుతాయని ఏఐసీటీఈ అందుకు సహకరిస్తుందని కళాశాల కార్యదర్శి కలిదిండి రామరాజు అన్నారు. కళాశాలలో ఏఐసిటిఈ నిబంధనల మేరకు బోధన, అధ్యాపకులు, కంప్యూటర్ ల్యాబ్ లు,లైబ్రరీ తదితర వసతులు అభివృద్ధి చేస్తూ డిగ్రీ కళాశాలలు ఇంజనీరింగ్ కళాశాలల స్థాయిలో విద్యాబోధన కొనసాగిస్తాయని కళాశాల ప్రిన్సిపల్ డా. దిరిశాల వెంకటేశ్వరరావు తెలిపారు. ఛాంబర్స్ కళాశాలలో వచ్చే విద్యా సంవత్సరంలో ఎంబీఏ కోర్సును ప్రారంభిస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో నందుల సీతారామరావు,అధ్యాపకులు పాల్గొన్నారు.

## నిత్యాన్నదానానికి రూ.1లక్ష విరాళం



**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** చిన్న వెంకన్న ఆలయ నిత్య అన్నదాన ట్రస్ట్‌కు భీమవరం నగరానికి చెందిన వైలా రాధా కృష్ణారావు కుటుంబ సమేతంగా శుక్రవారం ఉదయం స్వామి అమ్మవారిని దర్శించడం ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.

అనంతరం ఆలయ ఆఫీసు వద్ద నిత్యానంద ట్రస్ట రూ. 1లక్ష ఆలయ సిబ్బందికి అందజేశారు.దాతకు ఆలయ ఏ ఈ వో మెట్టుపల్లి దుర్గారావు నిత్యాన్నదాన పత్రాలను స్వామివారి ప్రసాదాలను అందించి అభినందనలు తెలిపారు. సూపర్డెంట్ రమణ రాజు సిబ్బంది వున్నారు.

## మోటార్ సైకిల్ ఢీకొని పాల వ్యాపారి మృతి



**కామవరపుకోట,మేజర్‌న్యూస్:** కామవరపుకోట మండలం,గండిగూడెం గ్రామంలో రోడ్డు పక్కన ఆగి ఉన్న పాల వ్యానును ఎపి37బిటి 5502 నెంబర్ గల స్టార్ సిటీ మోటార్ సైకిల్ పై అతివేగంగా వచ్చి వెనక నుండి ఢీకొట్టడంతో ఒక వ్యక్తి తలకు గాయాలు అయి అక్కడికక్కడే మృతి చెందడు. మృతదేహన్ని ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ కి తరలించారు.మృతుడు వివరాలు తెలిసిన వారు ఈ కింది ఫోన్ నంబరులకు ఫోన్ చేసి తెలియపరచాలని తడికలపూడి ఎస్ఐ 9440 796678 సుధీర్ (రైటర్) 9000947488 కోరారు.

## ప్రశాంత వాతావరణానికి సహకరించాలి



**ఏలూరు,మేజర్‌న్యూస్:** జిల్లాఎస్పీ మేరీ ప్రశాంతి ఆదేశాలపై జంగారెడ్డిగూడెం డిఎస్పీ రవిచంద్ర రెడ్డి,ఇన్స్పెక్టర్ పి,రాజేష్ ఎస్ఐ జ్యోతి బాసు ఆధ్వర్యంలో అన్ని రాజకీయ పార్టీ ప్రతినిధులు,కార్యకర్తలతో సబ్ డివిజన్ లెవెల్ అవగాహన సదస్సును నిర్వహించారు.ఈఅవగాహన కార్యక్రమంలో డిఎస్పి యు.రవిచంద్ర రెడ్డి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జంగారెడ్డిగూడెం పరిసర ప్రాంతాల్లో ముగిసినట్లు తెలిపారు. అలాగే జరగబోవు జూన్ 4వ తేదీ కౌంటింగ్ సందర్భంగా అదే ప్రశాంతమైన వాతావరణంలో ముగించుట కొరకు ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించాలని,పచ్చని పల్లె సీమలలో ఎన్నికల వరకే రాజకీయాలు తప్ప మరి ఏ ఇతర సమయాలలో రాజకీయాలు పనికి రావని అన్నారు. చిన్నచిన్న సమస్యలు ఉంటే పోలీస్ వారికి తెలియజేస్తే సత్వర పరిష్కారం చేస్తామని డిఎస్పీ రాజకీయ పార్టీల ప్రతినిధులు ,కార్యకర్తలకు తెలిపారు.

## పశ్చిమగోదావరి జిల్లాలో పలుచోట్ల వర్షం

**పెనుగొండ,మేజర్ న్యూస్ :** పశ్చిమగోదావరి జిల్లాలో శుక్రవారం సాయంత్రంపలుచోట్లమోస్తారునుంచిభారీవర్షంకురిసింది. ఆచంట ,పెనుగొండ,పెనుమంట్రఇరగవరం,అయినపర్రు, ఏలేటిపాడు, తూర్పువిప్పర్రు,పేకేరు, మార్టేరు,వెలగలేరు,పండిత విల్లూరు, కవిటం, పెమ్మరాజుపోలవరం,పోడూరు తదితర గ్రామాలలో కురిసిన వర్షానికి వాహనదారులు ఇబ్బందులు ఎదురుకున్నారు. మరోపక్క పంటలు పాడవుతుందని, రైతులు ఆందోళనలో ఉన్నారు.

## ఫోన్ పే ఉన్నవారికి మాత్రమే మందు అమ్ముతారా ?

**పాలకొల్లు,మేజర్ న్యూస్:** ప్రభుత్వ మద్యం దుకాణాలు వద్ద ఫోన్‌పే ఉన్నవారికి మాత్రమే మందు అమ్మకాలు చేస్తుండడంతో సాంకెతిక పరిజ్ఞనంలేని కర్షకులు,కార్మికులకు మందు దొరక్క ఇబ్బందులు పడుతున్నారు.ప్రభుత్వం మొన్నటిదాకా నగదుకె మందు విక్రయాలు జరిపేవారు.శుక్రవారం నుండి కొత్త విధానం ప్రవేశపెట్టడంతో సామాన్య,మధ్యతరగతి,నిరక్షరాసులకు మందు అందరి ద్రాక్షలా మారింది. వచ్చే ప్రభుత్వం ఏమిటో తెలియదు కానీ మందు బాబులు మాత్రం చాలా ఇబ్బంది పడుతున్నామనిాపోతున్నారు.

దేవాదాయ ధర్మాదాయ శాఖ
**శ్రీ పందిరి మహదేవుడు కోటిలింగాల సత్రం**
కోటిలింగాలపేట, రాజమహేంద్రవరం, తూ.గో.జిల్లా
ఫోన్ నెం.: 0883-2476959, సెల్ : 9491000718

**స్మార్త, వేద పాఠశాలలో ప్రవేశం కొరకు దరఖాస్తుల స్వీకరణ**

పవిత్ర గోదావరి తీరాన రాజమహేంద్రవరం, కోటిలింగాలపేటలో గల శ్రీ పందిరి మహదేవుడు కోటిలింగాల సత్రం నందు స్మార్త పాఠశాలలో 6 సంవత్సరముల కృష్ణ యజుర్వేద స్మార్త విద్య కోర్సును అభ్యసించుటకు బ్రాహ్మణ బాలుర నుండి నూతనంగా దరఖాస్తులు కోరబడుచున్నవి.

**అర్హతలు :** బాలురు వయస్సు 7 సంవత్సరములు నుండి 12 సంవత్సరముల లోపు ఉండి, ఉపనయనం జరిగి వుండవలెను.

**సౌకర్యములు :** విద్యార్థులకు నెలకు 1కి రూ.2,000/- స్టైఫండ్ ఇవ్వబడును. ఆహ్లాదకర, ఆధ్యాత్మిక వాతావరణంలో అనుభవజ్ఞులైన అధ్యాపకులచే బోధన ఇవ్వబడును మరియు భోజనం, వసతి, వస్త్ర, వైద్య సౌకర్యములు సత్రంవారు ఉచితంగా కల్పించెదరు.

**ప్రవేశము కొరకు ఇంటర్వ్యూ తేదీ :** ది.13.06.2024 గురువారం ఉదయం 10.30 నుండి సాయంత్రం 5.00 గంటల వరకూ జరిగే మౌఖిక ఇంటర్వ్యూనకు విద్యార్థులు వారి తల్లిదండ్రులు లేదా సంరక్షకులతో హాజరు కాగలరు.

1. విద్యార్థి జనన ధృవీకరణ పత్రం (జిరాక్సు కాపీలు-3) (ఒరిజినల్ చూపవలెను)
2. దరఖాస్తు
3. విద్యార్థి మరియు తల్లిదండ్రుల/సంరక్షకుల ఆధార్ కార్డు జిరాక్సు-3 (ఒరిజినల్ చూపవలెను)
4. రేషన్ కార్డు జిరాక్సు కాపీలు-3
5. ఉపనయనం శుభలేఖ
6. ఉపనయనం జరిగిన ఫోటోలు-2
7. విద్యార్థి యొక్క 4 పాస్‌పోర్టు సైజు ఫోటోలు

మౌఖిక ఇంటర్వ్యూ నందు ఉత్తీర్ణులు అయినవారిని ఎంపిక చేయబడును. దరఖాస్తు కొరకు కార్యాలయ పనివేళలలో అనగా ది.10.30 నుండి సాయంత్రం 5.00 గంటల వరకూ ది.27.05.2024 నుండి పొందవచ్చును.

ఇట్లు
**వి.వి.పళ్ళంరాజు, బి.టెక్**
సహాయ కమిషనరు మరియు కార్యనిర్వహణాధికారి
దేవాదాయ ధర్మాదాయ శాఖ